తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
20 ఏప్రిల్ 2026
పేజీలు - 8
Follow :

## ములుగు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో

# భారీ అవగాహన సదస్సు

- ముఖ్య అతిథిలుగా హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ధనసరి అనసూయ సీతక్క
- రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని పిలుపు




**ములుగు బ్యూరో,ఏప్రిల్19(జనం సాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రణాళికలో భాగంగా రోడ్డు భద్రత వారోత్సవాలు పురస్కరించుకొని ములుగు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆర్రివ్ ఆలివ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి హాజరయ్యారు.మొదటగా దీప ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్నీ ప్రారంభించారు.అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతిరోజు రాష్ట్రంలో 20 మంది రోడ్డు ప్రమాదంలో చనిపోతున్నారని ఏటా 7500 మంది చనిపోతున్నారని దేశవ్యాప్తంగా 1,50,000 మంది వరకు మరణిస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.టూవీలర్ నడిపే వ్యక్తులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,రోడ్డు భద్రత నియమాలను పాటించాలని,ఎవరు కూడా రాష్ డ్రైవింగ్ చేయకూడదని అన్నారు.వెనకాల కూర్చునే వ్యక్తి కూడా హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని అన్నారు.ఇటీవల మెదక్ జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ప్రస్తావిస్తూ సంపాదించే వ్యక్తి మరణిస్తే ఆ కుటుంబం ఏ విధంగా ఇబ్బంది పడుతుందో ప్రజలకు తెలియచేశాడు.తదనంతరం జిల్లా కలెక్టర్ టీఎస్ దివాకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కూడా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని వాహనాలు ఓవర్టేజ్ చేసే సమయంలో కచ్చితంగా కుడివైపు నుంచి చేయాలని ప్రమాదాలకు గురి కాకుండా డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని సూచించారు. ఆ తర్వాత పంచాయతీ రాజ్ శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క గారు మాట్లాడుతూ,రాష్ట్ర ప్రభుత్వం మిగతా 5లో..



# కాంగ్రెస్ రైతు సంక్షేమ ప్రభుత్వం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- నస్తురుపల్లి బహిరంగ సభను విజయవంతం చేయాలి
- రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

వార్త మెయిన్ 12లో



## నస్థూరుపల్లి ప్రాంతంలో నల్ల బంగారం వెలికితీసేనా?

- ఎదురుచూస్తున్న ఈ ప్రాంత ప్రజలు
- సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి స్థాపనకు ప్రకటన చేస్తారని గంపడాశలు..?
- ఈ ప్రాంతం అభివృద్ధి చెంది యువతకు ఉపాధి లభిస్తుందని ఆశ

**కాటారం ఏప్రిల్ 19( జనం సాక్షి):** రెండు దశాబ్దాల క్రితం భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని నస్తూరుపల్లి ప్రాంతంలో బొగ్గు గనులు నిక్షేపాలున్నట్టు సింగరేణి సంస్థ తో పాటు భూగర్భ శాఖ అధికారులు పరిశోధన చేశారు. గోదావరి పరిపాక ప్రాంతంలో బొగ్గు నిక్షేపాలు నిక్షిప్తమై ఉన్నాయని సమాచారంతో నస్తూర్ పల్లె ప్రాంతంలో సింగరేణి సంస్థ ఈ ప్రాంతంలో సర్వే నిర్వహించింది.

వార్త మెయిన్ 7లో

## సజావుగా ధాన్యం

# కొనుగోళ్లు జరగాలి

- పక్కాగా టోకెన్ విధానం అమలు కావాలి
- హన్మంతాపూర్,తరిగొప్పులలో కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ
- మౌలిక వసతులపై సూచనలు
- రైతులకు వేచి ఉండే సమయం తగ్గించాలి
- చిల్పూర్ కేజీబీవీ పాఠశాల సందర్శన - శుభ్రత, భోజనంపై ప్రత్యేక దృష్టి
- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



జనగామ ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి): ఆదివారం, జిల్లాలోని నర్మెట్ట మండలంలోని హన్మంతాపూర్‌లో, అలాగే తరిగొప్పుల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ నేపథ్యంలో కేంద్రాల్లో రైతులకు అందిస్తోన్న మౌలిక వసతులను పరిశీలించి, పలు సూచనలు చేశారు. టోకెన్ విధానం అమలులో ఉందా? అనే అంశాన్ని పర్యవేక్షిస్తూ, నియమ నిబంధనలు పక్కాగా పాటించాలని సూచించారు.

వార్త మెయిన్ 7లో

## పోషక విలువలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్యం

### ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ



**చెన్నారావుపేట, ఏప్రిల్ 19 ( జనం సాక్షి):** పోషక విలువలు కలిగిన ఆహారంతోనే ఆరోగ్య వంతంగా ఉంటామని ఐసిడిఎస్ సూపర్వైజర్ రాధ అన్నారు. చెన్నారావుపేట గ్రామంలోని ఈర్యతండ అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం తీసుకోవడం పట్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. గర్భిణీలు, బాలింతలు ఎక్కువగా పోషక విలువలు కలిగిన కూరగాయలు, ఆకు కూరలు, పండ్లను తీసుకోవాలన్నారు. అలాగే గర్భిణీలు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ముర్రుపాల ప్రాముఖ్యత పై అవగాహన కల్పించారు. అనంతరం గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలను చేపట్టారు. ఈ కార్యక్ర మంలో అంగన్వాడీ టీచర్ సరోజన, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## కుల గణన సర్వే నిపుణుల కమిటికి కృతజ్ఞతలు

### కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 19 ( జనం సాక్షి ):** కుల గణన సర్వే నిపుణుల కమిటికి కాంగ్రెస్ ఎస్సి సెల్ జిల్లా నాయకులు కన్నం సందీప్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వందేశ చరిత్రలోనే మొదటి సారి కుల గణన సర్వే నిర్వహించి తుది నివేదికను ఇచ్చిన కుల గణన సర్వే నిపుణుల కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేక నిపుణుల కమిటీ వైస్ చైర్మన్ పాపయ్య పేట గ్రామానికి చెందిన ప్రొఫెసర్ కంచ ఐలయ్యను కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.రాష్ట్రంలో కుల గణన సర్వే చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు .గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వంలో కుల గణన చేయకుండా కాలం గడుపుతూ మాటలకే పరిమితమైందన్నారు.ఎస్సిల జనాభా పరంగా కుల గణన చేసి రాష్ట్రంలో రాజకీయంగా, ఆర్థిక పరంగా మాకు ఆవకాశాలను కల్పించిన ప్రజా పాలన ప్రభుత్వానికి ఈ సందర్భంగా అయన ధన్యవాదాలు తెలిపారు.

## రైతుల ఆర్థిక అభివృద్ధిని ప్రభుత్వం కోరుకుంటుంది

### భూక్య సుమలత సర్పంచ్ పసర గ్రామపంచాయతీ



**గోవిందరావుపేట ఏప్రిల్. (జనం సాక్షి). 19.04.26.**రైతుల ఆర్థిక అభివృద్ధిని ఎదుగుదలను రాష్ట్రప్రభుత్వం కోరుకుంటుందని పసర సర్పంచ్ భూక్య సుమలత అన్నారు.. ఆదివారం మండలంలోని పసర గ్రామపంచాయతీ పరిధిలో పసర నాగారం శ్వేతాంజలి రాంపూర్ వెన్నెల గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సుమలత ఓపెన్ చేసి కొనుగోలను ప్రారంభించారు. సందర్భంగా సర్పంచ్ సుమలత మాట్లాడుతూ రైతు పండించిన పంటను మధ్య దళారీలకు విక్రయించకుండా నష్టపోకుండా ఉండే విధంగా గ్యారంటీ తో డబ్బులు ఖాతాలో జమ చేసే విధంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి సంజన రెడ్డి మహిళా సమాఖ్య ఏ పీఎం , సిసి, వివో ఏ లు రైతులు పాల్గొన్నారు..

## వెంకటేశ్వర్లపల్లిలో పిచ్చి కుక్క స్వైర విహారం



**కమలాపూర్ఏ,ప్రిల్ 19 (జనం సాక్షి ) :-** హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలంలోని వెంకటేశ్వరపల్లి గ్రామంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. ఒకే సారి 5 మంది పై దాడి చేసింది. కుక్క దాడిలో 10 ఏండ్ల పాప కి తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు వారిని కమలాపూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడంతో వైద్యులు డాక్టర్ విజిత ప్రథ మ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న వెంకటేశ్వర్లపల్లి గ్రామ సర్పంచ్ మహేందర్ రెడ్డి,కమలాపూర్ గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్ డాక్టర్ విజిత తో ఫోన్ లో మాట్లాడారు. పెద్దగా ప్రమాదం ఏం లేదని కుక్క కాటుకు సంబంధించిన ఆర్ ఐ జి, ఏ ఆర్ వి వ్యాక్సిన్ ఇవ్వడం జరిగిందని డాక్టర్ విజిత తెలిపారు. సకాలంలో స్పందించి ప్రథమ చికిత్స అందించిన ఆసుపత్రి సిబ్బంది కి సర్పంచ్ లు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా రిజర్వేషన్లపై బీజేపీ తప్పుడు ఆరోపణలు మానుకోవాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆగ్రహం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**మహిళా రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ పార్టీపై బీజేపీ చేస్తున్న ఆరోపణలు మానుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హితవు పలికారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లో పార్లమెంటులో ఏకగ్రీవంగా ఆమోదం పొందిందని తెలిపారు. అయితే కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును డెలిమిటేషన్ ప్రక్రియతో ముడిపెట్టడం సరైంది కాదన్నారు. ప్రస్తుత నియోజకవర్గాల ఆధారంగానే రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోందని పేర్కొన్నారు. డిలిమినేషన్‌తో అనుసంధానం చేయడం చిన్న రాష్ట్రాలకు నష్టం కలిగించడమే కాకుండా దేశ సమాఖ్య వ్యవస్థకు భంగం కలిగిస్తుందని అన్నారు. బీజేపీ ఈ అంశాన్ని రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటోందని ఆరోపించారు. డీసీసీ అధ్యక్షుడు బట్టు కర్ణాకర్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా జిల్లా స్థాయిలో సమావేశాలు నిర్వహిస్తూ బీజేపీ తప్పుడు ప్రచారాన్ని ఎండగడుతున్నట్లు చెప్పారు. మహిళా రిజర్వేషన్లపై నిజాలను ప్రజలకు చేరవేయడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, పీసీసీ సభ్యుడు చల్లూరి మధు, మున్సిపల్ చైర్మన్ కొమురయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా కమిటీ లీడర్లు పాల్గొన్నారు.

# సీఎం సభను సక్సెస్ చేయాలి

### రైతులు, మహిళలు భారీగా తరలిరావాలి

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**కాటారం మండలం నస్తూరుపల్లిలో సోమవారం జరిగే సీఎం రేవంత్ రెడ్డి సభకు మహిళలు, రైతులు, యువకులు, పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి సభను సక్సెస్ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం డీసీసీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడుతూ నస్తూరుపల్లిలో జరిగే సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబులు హాజరు కానున్నారని తెలిపారు. ముందుగా మేడిగడ్డను సందర్శించి ప్రాజెక్టులోని లోపాలను ప్రజలకు వివరించనున్నారని తెలిపారు. అనంతరం నస్తూరుపల్లిలో సభ ప్రారంభమవుతుందని, సభకు సుమారు లక్షమంది హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. సభలో మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, సీతక్క, పొన్నం ప్రభాకర్, ఎంపీ కావ్య తదితరులు పాల్గొంటారని చెప్పారు. రైతు భరోసా నిధులను సభ వేదికగా విడుదల చేసి నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తారని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలతో ప్రజల్లో ఆదరణ పెరుగుతుండడంతో జీర్ణించుకోలేక బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియాలో విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. తుమ్మిడిహట్టి వద్ద డ్యామ్ నిర్మించాలని ఇంజనీర్లు సూచించినా, లెక్కచేయకుండా కేసీఆర్ సొంత నిర్ణయంతో మేడిగడ్డ వద్ద బ్యారేజ్ నిర్మించారని ఆరోపించారు. రూ.35 వేల కోట్ల అంచనాతో ప్రారంభించిన పనులను డిజైన్ మార్చి దాదాపు లక్ష కోట్లకు పెంచారని విమర్శించారు. జిల్లాలో ప్రాజెక్టు నిర్మించినా భూపాలపల్లికి ఒక్క చుక్కా నీరు అందలేదని, ప్రాజెక్టుల పేరుతో లక్షల కోట్ల నిధులు దుర్వినియోగం చేశారని ఆరోపించారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని, మేడిగడ్డ వద్ద భూమి సడలిన స్వభావం (లూజ్ సాయిల్) ఉన్నప్పటికీ నిర్మాణం చేపట్టడం అవివేకమన్నారు. సీఎం మేడిగడ్డ పర్యటనతో గత ప్రభుత్వ అవినీతి బయటపడుతుందనే భయంతో బీఆర్ఎస్ బురదజల్లే ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే ఉపఎన్నికలు, ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్‌కు గుణపాఠం చెప్పారని గుర్తుచేశారు. రైతాంగానికి న్యాయం చేయడంలో ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాశ్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు బట్టు కరుణాకర్, మున్సిపల్ చైర్మన్ బుర్ర కొమురయ్య, వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, పిసిసి సభ్యులు మధు , కౌన్సిలర్లు సహదేవ్, రాధ, నాయకులు ఆకుల మహేందర్, తోట రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19(జనంసాక్షి):** స్థానిక సెయింట్ జాన్స్ పాఠశాలలో సిల్వర్ జూబ్లీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ పొన్నాల వినయ్, ప్రిన్సిపల్ పొన్నాల సుమన్ విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన లైబ్రరీ, ఇండోర్ గేమ్స్, ఆడియో విజువల్స్ లర్నింగ్, మోడ్రన్ ఇంగ్లీష్ ల్యాబ్ లను మున్సిపల్ చైర్మన్ గోడిసెల సంధ్యారాణి-రాజారమేష్, వైస్ చైర్మన్ మిట్టపల్లి సరిత-శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, సీఐ రమేష్ లు సంయుక్తంగా ప్రారంభించారు. యాజమాన్యం ఆధ్వర్య ంలో మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథులు, కరెస్పాండెంట్ పొన్నాల వినయ్, ప్రిన్సిపల్ సుమన్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆధునిక పరిజ్ఞానం పెంపొందించడానికి అవసరమైన లైబ్రరీ, ఇంగ్లీష్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్పొరేట్ తరహాలో స్థానికంగా ఆధునిక విద్యను అందించడం గర్వంగా ఉందన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన మహిళలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రేమ, సమానత్వమే బసవ తత్వం

### బాసరలో ఘనంగా బసవ జయంతి వేడుకలు

### కులమతాలకు అతీతంగా వేడుకలు

### గ్రామాల్లో ఊరేగింపులు, అన్నదానాలు



**బాసర, ఏప్రిల్ 19 (జనం సాక్షి)** బాసర మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం అక్షయ తృతీయను పురస్కరించుకుని మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలను కులమతాలకు అతీతంగా ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలు భక్తి శ్రద్ధల నడుమ కొనసాగాయి. బిద్రెల్లి, టాక్లి, దొడ్డాపూర్, లాబ్ది గ్రామాల్లో వీరశైవ లింగాయత్ సభ్యులు బసవేశ్వరుని చిత్రపటాలకు పూలమాలలు వేసి వేడుకలను ప్రారంభించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, అధికారులు సైతం బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

అనంతరం గ్రామాల పురవీధుల్లో బసవేశ్వరుని చిత్రపటంతో భాజాభజంత్రీల నడుమ భారీ ఊరేగింపు నిర్వహించారు. 'బసవేశ్వరా మహారాజ్ కీ జై' నినాదాలతో గ్రామాలు మార్మోగాయి. టాక్లి, బిద్రెల్లిలోని బసవేశ్వర చౌక్ వద్ద ఉన్న బసవేశ్వరుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా వీరశైవ లింగాయత్ మండల సమాఖ్య సభ్యులు మాట్లాడుతూ... "ప్రేమతత్వం, సమానత్వమే బసవ తత్వం. లింగ, కుల వివక్షను రూపుమాపి, అణగారిన వర్గాలను ఒక్కతాటిపై నడిపించిన మహనీయుడు బసవేశ్వరుడు. ఆయన జయంతిని అక్షయ తృతీయ రోజున జరుపుకోవడం మనందరికీ గర్వకారణం" అని అన్నారు. బసవేశ్వరుని బోధనలు నేటికీ స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయ సాధనకు తెలంగాణ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని వారు తెలిపారు. బసవేశ్వరుని ఆశయాలకు అనుగుణంగా కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షించారు. వేడుకల్లో భాగంగా గ్రామ గ్రామాన మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పేదలు, బడుగు బలహీన వర్గాల వారికి అన్న ప్రసాద వితరణ చేశారు. 'అందరినీ కలుపుకుని పోయినప్పుడే బసవేశ్వరుడు సంతోషిస్తాడు' అనే ఉద్దేశంతో ఈ అన్నదానాలు నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ సమాజ పెద్దలు, యువకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం, సమ్మెకు సన్నాహాలు రాష్ట్ర అధ్యక్షుడు ఏఆర్‌రెడ్డి



**నిర్మల్ బ్యూరో, ఏప్రిల్19, (జనంసాక్షి)** ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడిచినప్పటికి ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చూపుతోందని తెలంగాణ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్ర రాంచందర్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్టీసీ సమస్యలపై ఒక్కసారి కూడా మాట్లాడలేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో జీతాల పెంపు, ప్రభుత్వంలో విలీనం వంటి హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు అమలు చేయలేదని అన్నారు. ఉద్యోగుల రిటైర్మెంట్లు జరుగుతున్నప్పటికీ కొత్త నియామకాలు లేకపోవడంతో, ఉన్న సిబ్బందిపై డబుల్ డ్యూటీలు వేయడం వల్ల తీవ్ర ఒత్తిడి నెలకొన్నదని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళా కండక్టర్లు ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. యూనియన్లను రద్దు చేయడం, సెలవులు ఇవ్వకపోవడం, కక్షసాధింపు చర్యలు వంటి అంశాలతో కార్మికులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారని ఆరోపించారు. రవాణా శాఖ మంత్రి ప్రకటించిన ఉద్యోగాల భర్తీ, మహాలక్ష్మి స్కీమ్ వంటి అంశాలు వాస్తవానికి విరుద్ధమని విమర్శించారు. ఎలక్ట్రిక్ బస్సుల పేరుతో ఆర్టీసీని దెబ్బతీస్తున్నారని, కొన్ని చోట్ల వన్ మెన్ సర్వీస్ వల్ల అవకతవకలు జరుగుతున్నాయని తెలిపారు. 2017 పీఆర్సీ ఎరియర్స్ ఇప్పటికీ చెల్లించకపోవడం అన్యాయమని అన్నారు. డిమాండ్లు వెంటనే పరిష్కరించకపోతే ఈ నెల 22వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని జేఏసీ నాయకులు హెచ్చరించారు. అన్ని డిపోల ఉద్యోగులు సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## మున్నూరు కాపు సంఘం ఏకగ్రీవ ఎన్నిక



**రెబ్బెన, ఏప్రిల్ 19(జనంసాక్షి):** రెబ్బెన మండలం కొమరవెల్లి గ్రామంలో మున్నూరు కాపు సంఘం సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మరియు యూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా అడక్ కమిటీ సభ్యులు జగడం సత్యనారాయణ, చెన్న సోమశేఖర్, గజ్జల సత్యనారాయణ తెలిపారు. అధ్యక్షుడిగా కోట కమలాకర్, ఉపాధ్యక్షులుగా ఓడ్నాల నరేష్, తన్నీరు దామోదర్, ప్రధాన కార్యదర్శిగా ఓడ్నాల రమేష్, కార్యదర్శులుగా పెద్దింటి గోపాల్, ఎరుబోతుల శంకరయ్య, ఓడ్నాల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా గజ్జల రమేష్, పెద్దింటి శ్రీనివాస్, కోశాధికారిగా గజ్జల సత్తన్న, గౌరవ అధ్యక్షుడిగా ఓడ్నాల శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడిగా ఓడ్నాల సందీప్, ఉపాధ్యక్షులుగా దారిశెట్టి వికాస్, మణికొండ సాయికిరణ్, ప్రధాన కార్యదర్శిగా గజ్జల మల్లేష్, కార్యదర్శులుగా పెద్దింటి నరేష్, ఎరువోతుల రాజేష్, ఓడ్నాల కృపాల్, మైదం ప్రదీప్, కోశాధికారిగా పెద్దింటి సాయి, ప్రచార కార్యదర్శిగా పెద్దింటి మల్లికార్జున్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఇంగు మల్లేష్, మండల యూత్ అధ్యక్షుడు ఇంగు సాయికుమార్, సభ్యులు ఓడ్నాల దుర్గాప్రసాద్, శశికిరణ్, అల్లాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

**నెరడిగొండ ఏప్రిల్19(జనంసాక్షి):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. ఆదివారం రోజున మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో నాఫెడ్ వారిచే తెలంగాణ రాష్ట్ర మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో పీఏసీఎస్ నెరడిగొండ యందు నిర్వహించిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రాన్ని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని వారికి సహకరించాలని అన్నారు. ఎంతో కష్టపడి పండించే పంటలు తక్కువ ధరలకు అమ్మితే నష్టపోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎంపీడీఓ శేఖర్ పిఏస్ సిఏస్ సిబ్బంది మండల నాయకులు పాల్గొన్నారు.



## బకాయిల వసూలుకు 28న చలో విద్యుత్ సౌధ



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19(జనంసాక్షి):** సింగరేణి సంస్థకు రావాల్సిన బకాయిల వసూలు కోసం ఈనెల 28న చలో విద్యుత్ సౌధ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు తెలిపారు. ఈ మేరకు మందమర్రి కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ అల్లి రాజేందర్ మాట్లాడారు. సింగరేణి సంస్థ లాభాల్లోకి వచ్చినప్పటికీ, విద్యుత్ సంస్థల నుంచి రావాల్సిన బకాయిల వసూలుపై ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. బకాయిలు పెరగడంతో నిధుల కొరత ఏర్పడి కార్మికులకు అవసరమైన పనిముట్లు, వైద్య సదుపాయాలు, క్వార్టర్ల మరమ్మతులు అందించడంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని తెలిపారు. బకాయిలు చెల్లించని సంస్థలకు బొగ్గు, విద్యుత్ సరఫరా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థను ఆర్థికంగా బలపర్చేందుకు ప్రభుత్వాలు వెంటనే బకాయిల వసూలుపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరంబ్రాంచ్ అధ్యక్షుడు సాంబారు వెంకటస్వామి మాట్లాడుతూ, బకాయిల వసూలు లేకుండా లాభాలు వచ్చినా ప్రయోజనం లేదని, కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో బ్యాంకులపై ఆధారపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోరుక వెంకటేష్, ధనిశెట్టి సురేష్, బద్రి ఆదర్శ్, బాసబోయిన కుమారస్వామి, బుద్దే సురేష్, కలవల శ్రీనివాస్, కరుణాకర్, జుట్టు అజయ్, అలవాల సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుపై బిజెపి తప్పుడు ప్రచారం

### డిసిసి అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి



**రామకృష్ణాపూర్, ఏప్రిల్ 19(జనంసాక్షి):** పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు వీగిపోవడానికి కాంగ్రెస్ పార్టీ కారణమని బిజెపి పార్టీ తప్పుడు ప్రచారాలు చేస్తుందని మంచిర్యాల డిసిసి అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి ఆరోపించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మహిళల రాజకీయ సాధికారతకు కట్టుబడి ఉందన్నారు. మహిళల రిజర్వేషన్ బిల్లుపై 2008 సంవత్సరంలోనే కాంగ్రెస్ పార్టీ బిల్లును ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. మొదటి మహిళా ప్రధానమంత్రి, రాష్ట్రపతి, హోంమంత్రి, గవర్నర్ లను చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. స్థానిక సంస్థల్లో 33% మహిళ రిజర్వేషన్ అమలు, విద్య, ఉపాధి అవకాశాలు, చట్టాలు, రాజకీయ అవకాశాలు కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని పేర్కొన్నారు. ప్రస్తుతం బిజెపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బిల్లులో అనేక లోపాలు ఉన్నాయని, బిల్లును పునర్విభజనతో లింక్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ స్వలాభం కోసం బిజెపి చిల్లర రాజకీయాలు చేస్తే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, కౌన్సిలర్లు కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

## బచ్పన్ స్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్‌డే వేడుకలు



**నిర్మల్, ఏప్రిల్ 19 (జనంసాక్షి)** :నిర్మల్ జిల్లా కేంద్రంలోని బచ్పన్ స్కూల్లో ఆదివారం యూకేజీ విద్యార్థుల గ్రాడ్యు యేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా సైన్స్ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ మాట్లాడుతూ, నర్సరీ, ఎల్కేజీ, యూకేజీ తరగతులు పూర్తి చేసి మొదటి తరగతిలోకి అడుగుపెడుతున్న చిన్నారులకు ఈ గ్రాడ్యుయేషన్ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి షబ్బీర్ అలీ, పాఠశాల కరస్పాండెంట్ అయ్యన్నగారి శ్రీధర్, ప్రిన్సిపాల్ అయ్యన్నగారి రచన, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. మీకు కావాలంటే ఇంకా మరింత ఘాటు హెడ్డింగ్ లేదా టీవీ యాంకర్ స్టైల్ స్క్రిప్ట్ కూడా తయారు చేసి ఇస్తాను

# సనాతన ధర్మ పరిరక్షకుడు బసవేశ్వరుడు

## బాసరలో అధికారికంగా బసవ జయంతి వేడుకలు



**బాసర, ఏప్రిల్ 19 (జనం సాక్షి)** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో మహాత్మా బసవేశ్వరుని జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. బాసరలోని సరస్వతీ అమ్మవారి ఆలయ సమీపాన గల బసవేశ్వర చౌక్ వద్ద సర్పంచి వెంకటేష్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం బసవేశ్వరుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచి వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ "బసవేశ్వరుని ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు నడవాలి. జాతి, దేశం, సనాతన ధర్మ పరిరక్షణ కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి. మహాత్మ బసవేశ్వరుని జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం అభినందనీయం" అని పేర్కొన్నారు. కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ వేడుకల్లో డీసీసీ జిల్లా కార్యదర్శి దయాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ సతీశ్వరరావు, వీరశైవ లింగాయత్ జిల్లా ఉపాధ్యక్షులు పుట్నాల సాయినాథ్ పటేల్, మాధవరావు పటేల్, పుట్నాల దత్తురామ్ పటేల్, వీరన్న పటేల్, శ్రీను పటేల్, దేవుని శంకర్‌రావు, శంకర్ గురప్ప, ఆనంద్ భండారి, బాసర వీరశైవ లింగాయత్ సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# మంచినీటికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి

## పంచాయతీ అధికారి అనిల్ కుమార్



**తాండూర్, ఏప్రిల్ 19(జనం సాక్షి)** మంచిర్యాల జిల్లా :తాండూర్ మండల పంచాయతీ అధికారి అనిల్ కుమార్ ఆదివారం రాజీవ్ నగర్ గ్రామపంచాయతీని సందర్శించారు. యాప్ ఇన్స్పెక్షన్లో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధుల వ్యయాలను పరిశీలించారు.,గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి, ఎక్కడ కూడా ప్లాస్టిక్ వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, గ్రామంలో తాగునీటి సదుపాయాలు సక్రమంగా అందుబాటులో ఉన్నాయా అనే విషయాన్ని పరిశీలించడం జరిగింది. వీధి దీపాలు సక్రమంగా పనిచేస్తు న్నాయో లేదో తనిఖీ చేసి, పనిచేయని వాటిని వెంటనే మరమ్మతులు చేయాలని సూచించడం జరిగింది . డ్రైనేజీ వ్యవస్థను పరిశుభ్రంగా ఉంచి, ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించడం జరిగింది. ఇందిరమ్మ గృహాలు త్వరితంగా నిర్మించుకోవాలని లబ్దిదారులకు వివరించడం అయినది.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీలో చలివేంద్రము ఏర్పాటు చేయాలని తెలపనైనది, గ్రామంలో ఎక్కడ కూడా అక్రమ నిర్మాణాలు జరగకుండా నిలిపివేయాలని ఆదేశించడం జరిగినది,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మామిడాల.లలిత , పంచాయతీ కార్యదర్శి రామ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వారిని పరామర్శించిన ఎమ్మెల్యే

**ముధోల్, ఏప్రిల్ 19(జనం సాక్షి)** భైంసా పట్టణంలోని సాయి సుప్రియ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ శనివారం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ముధోల్ మాజీ సర్పంచ్ గంట శ్రీనివాస్, ఆయన మనుమరాలు శనివారం రాత్రి ముధోల్ లో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకోగా, వారిని ఎమ్మెల్యే పరామర్శించి ధైర్యం చెప్పారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎమ్మెల్యే వెంట ప్రముఖ వైద్యులు డా. దామోదర్ రెడ్డి, ముధోల్ మాజీ సర్పంచ్ అనిల్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్ తదితరులు ఉన్నారు.



# మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ తప్పుడు ప్రచారం

- మహిళల హక్కులను కూడా రాజకీయ లాభాల కోసం వాడుకుంటున్న బీజేపీ
- డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి ):** మహిళా రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ చేస్తున్న తప్పుడు, దురుద్దేశపూరిత ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తూ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం డీసీసీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మహిళా వ్యతిరేక పార్టీ గా ముద్ర వేయడానికి బీజేపీ కావాలనే పచ్చి అబద్ధాలను ప్రచారం చేస్తోందని తీవ్రంగా మండిపడ్డారు. దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్రలో భాగంగానే ఈ అసత్య ప్రచారం సాగుతోందని ఆరోపించారు. వాస్తవానికి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మహిళా రిజర్వేషన్ బిల్లు 2023లోనే పార్లమెంట్‌లో ఏకగ్రీవంగా ఆమోదం పొందిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అయినప్పటికీ, మహిళా రిజర్వేషన్ల అమలును నియోజకవర్గాల పునర్విభజన (డెలిమిటేషన్),పార్లమెంట్, శాసనసభ స్థానాల పెంపుతో ముడిపెట్టడం ద్వారా కేంద్ర ప్రభుత్వం కావాలనే ఆలస్యం చేస్తోందని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న స్థానాల ఆధారంగానే మహిళా రిజర్వేషన్లను తక్షణమే అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ స్పష్టంగా డిమాండ్ చేస్తోందని తెలిపారు. డెలిమిటేషన్ పేరుతో చిన్న రాష్ట్రాల హక్కులను దెబ్బతీసేలా, దేశ సమాఖ్య స్వరూపాన్ని బలహీనపరిచేలా బీజేపీ కుట్రలు పన్నుతోందని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్ వంటి కీలక అంశాన్ని కూడా కేవలం రాజకీయ లాభాల కోసం వాడుకుంటూ, దేశవ్యాప్తంగా ప్రజలను మోసం చేయడానికి బీజేపీ తన చీకటి రాజకీయ ఎజెండాను అమలు చేస్తోందని సుగుణక్క తీవ్రంగా ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ మహిళా సాధికారత, లింగ సమానత్వం, ప్రజాస్వామ్య అత్యున్నత సంస్థల్లో మహిళలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించడంలో నిబద్ధతతో నిలుస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, డిసిసి కార్యవర్గ సభ్యులు, వివిధ మండలాల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్నల మార్క్ ఫెడ్ అదనపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి

## ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 19 ( జనం సాక్షి):** మొక్కజొన్నల మార్క్ ఫెడ్ అదనపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఆదివారంమండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో మొక్కజొన్నల మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఒకే కొనుగోలు కేంద్రం కావడంతో రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు .30 గ్రామ పంచాయతీలు ఉన్న చెన్నారావుపేట మండలానికి ఒకే కొనుగోలు కేంద్రాన్ని ఇవ్వడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు గ్రామాల నుంచి మొక్కజొన్నలను తీసుకురావడం జరుగుతుందని కనీసం రైతులు మొక్కజొన్నలను ఆర పెట్టుకోవడానికి సరిపడా స్థలం లేక రైతులు అనేక తంటాలు పడుతున్నారన్నారు. అదేవిధంగా రైతులకు బార్దాన్ లేక మక్కలు రోజుల తరబడి నిల్వ ఉండి పోవడం జరుగుతుందని వెంటనే రైతులకు బార్దాన్ బస్తాలు ఇవ్వాలని మక్కలు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి ట్రాన్స్పోర్ట్ చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని అన్నారు. ఎండలు తీవ్రంగా ఉండడం ద్వారా రైతులకు టెంటు, వాటర్ సదుపాయాలు కల్పించాలని అదనపు కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అలాగే తేమ పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయవద్దని జల్లెడ పట్టే విధానాన్ని ఆపివేయాలన్నారు.

# గ్రామాల్లో పలు ధాన్యం కొనుగోళ్లు ప్రారంభం

**పాలకుర్తి, ఏప్రిల్ 19(జనంసాక్షి)** మండలంలోని గూడూరు, తిర్మలగిరి, చీమలభాయి తండాగ్రామాల్లో ఆదివారం ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథులుగా డీఆర్డీవో ఏపీడీ నూరోద్దిన్, వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ లావుడ్యా మంజుల హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు చేసిన కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు. రైతులు తాము పండించిన పంటను దళారులను నమ్మి విక్రయిస్తే మోస పోతారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతి, ఏపీఎం వెంకటేశ్వర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మల్లారెడ్డి, సర్పంచులు మాచెర్ల స్వరూప, చేరి పెల్లి మమత, జరుపుల జుమ్మిలాల్, సీసీలు అనురాధ. శోభ. తదితరులు పాల్గొన్నారు.



# సిఎం రేవంత్ రెడ్డి పర్యటనను విజయవంతం చేయండి

## మండల అధ్యక్షులు బడితల రాజయ్య



**మల్హర్,ఏప్రిల్ 19 (జనంసాక్షి)**తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాళేశ్వరంలోని మేడిగడ్డ ప్రాజెక్టును పరిశీలించేందుకు వస్తున్న తరుణంలో, ఈ పర్యటనను భారీ ఎత్తున విజయవంతం చేయాలని మల్హర్ రావు మండల కాంగ్రెస్ అధ్యక్షులు బడితల రాజయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బడితల రాజయ్య మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఇప్ప మొండయ్య కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మల్హర్ రావు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.అలాగే మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ సెల్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు మరియు మహిళా విభాగం సభ్యులు, మహిళా సంఘాలు మేడిగడ్డ పర్యటనకు భారీగా హాజరై ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు పిలుపునిచ్చారు.

# కార్యదర్శి కుటుంబాన్ని పరామర్శించిన పాత్రికేయులు



**మల్హర్,ఏప్రిల్ 19(జనంసాక్షి)**మండల కేంద్రమైన తాడిచెర్ల పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్ రెడ్డి మాతృమూర్తి ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆమె మృతి పట్ల మండల పాత్రికేయులు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేసి ఆదివారం జరిగిన పదకొండవ రోజు దశదిన కర్మ కార్యక్రమానికి మండలంలోని పలువురు పాత్రికేయులు హాజరై కార్యదర్శి మాతృమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పంచాయతీ కార్యదర్శిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతిని తెలిపుతూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని పార్థించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు చింతల కుమార్ యాదవ్, ముడితనపెల్లి ప్రభాకర్, చొప్పరిపాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు మహా యజ్ఞం

- **అరైవ్ అలైవ్ అవగాహన ర్యాలీ**
- **హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఉండండి: కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి**



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** ప్రజా పాలన ప్రగతి కార్యక్రమంలో భాగంగా మండలంలోని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్'రోడ్డు భద్రతా అవగాహన ర్యాలీ ఘనంగా నిర్వహించారు. గత సంవత్సరం రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన వారిని స్మరించుకుంటూ ముల్కనూర్ ఎస్‌బీఐ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో పురుషులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. కొవ్వొత్తులతో అంబేద్కర్ కూడలి వరకు నిర్వహించిన ఈ ర్యాలీ భావోద్వేగ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా పాల్గొనేవారితో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలనే ప్రమాణం చేయించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన ఈ ర్యాలీ ప్రజల్లో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించింది.జాగ్రత్తగా నడిపితేనే ప్రాణం కాపాడుకోవచ్చు హెల్మెట్ ధరించండి సురక్షితంగా ఉండండి వంటి నినాదాలతో పాల్గొనేవారు ముందుకు సాగారు. ఈ కార్యక్రమం రోడ్డు ప్రమాదాల తీవ్రతను గుర్తుచేస్తూ అందరినీ ఆలోచింపజేసింది. ఈ సందర్భంగా కాజిపేట్ ఏసీపీ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలు,ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేస్తేనే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు.ప్రతిరోజూ ఇంటి నుంచి బయలుదేరిన ప్రతి వ్యక్తి సురక్షితంగా తిరిగి చేరుకోవడం అత్యంత ముఖ్యమని తెలిపారు.అరైవ్ అలైవ్'కార్యక్రమం ద్వారా ఇదే సందేశాన్ని సమాజానికి చేరవేయడం లక్ష్యమని వివరించారు. వాహనదారులు ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని మిత వేగంతో ప్రయాణించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని సూచించారు. ముఖ్యంగా యువతలో నిర్లక్ష్య డ్రైవింగ్ కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొంటూ వాటి నివారణకు అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మాట్లాడుతూ,రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. చిన్న నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారి తీస్తుందని వాహనదారులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.హెల్మెట్ ధరించడం,సీట్ బెల్ట్ వినియోగం వంటి భద్రత చర్యలు ప్రాణాలను కాపాడుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి సీఐ పులి రమేష్,ఎస్సైలు దివ్య, స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్, మాజీ కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, చిట్కూరి అనిల్, ప్రజా ప్రతినిధులు, పోలీసులు,గ్రామ ప్రజలు,మహిళా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.రోడ్డు భద్రతపై ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు.

## ములుగు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో భారీ అవగాహన సదస్సు

ప్రజల శ్రేయస్సు కోసం చాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని దానిలో భాగంగానే ప్రజల సంరక్షణ కోసం రోడ్డు భద్రత అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నదని తెలియజేశారు.ఒక కుటుంబంలో సంపాదించే వ్యక్తి ప్రాణం పోతే ఆ కుటుంబం రోడ్డున పడుతుందని కావున ప్రతి ఒక్కరు కూడా ఎటువంటి నిర్లక్ష్యానికి తావు లేకుండా రోడ్డు భద్రత నియమాలను పాటించాలని,మనతో పాటు ఎదుటి వారి ప్రాణాలకి కూడా మన నిర్లక్షం వల్ల హాని జరుగుతుందని గుర్తుచేశారు.తదనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ఫోర్ వీలర్ నడిపే వ్యక్తులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని అన్నారు, నిర్లక్షం వహిస్తే ప్రాణహాని తప్పదని హెచ్చరించారు. ఇటీవల ఖమ్మం లో జరిగిన రోడ్డు ప్రమాదాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రమాదం లో కుటుంబ పెద్ద ను కోల్పోయిన ఆ కుటుంబ పరిస్థితి గురించి ప్రజలకు తెలియచెప్పాడు.అలాగే పోలీస్ శాఖ వాహన తనిఖీలు చేసేది కేవలం ప్రజా సంక్షేమం కోసమే అని, దాని వల్ల వారికి ప్రత్యేకంగా ఒరిగేది ఏమి ఉండదని అన్నారు.కావున ప్రతి ఒక్కరు పోలీస్ శాఖకు సహకరించాలని,మీ కోసం మీ ఇంటి వద్ద కుటుంబం వేచి ఉంటుందని కావున జాగ్రత్తగా డ్రైవింగ్ చేస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని తెలియచేసారు.అనంతరం జిల్లా ఎస్పీ ముఖ్య అతిధుల చేతుల మీదుగా రోడ్డు భద్రత అవగాహన పోస్టర్ లను ఆవిష్కరింపజేశారు. అటు పిమ్మట మంత్రుల చేతుల మీదుగా హెల్మెట్ ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తదనంతరం విధంగా కంటి చూపు పరీక్షల మెడికల్ కేంద్రాన్ని ప్రారంబించారు.

## జీవితంపై విరక్తి చెంది యువకుడు మృతి...



**కడెం, ఏప్రిల్ 19 (జనంసాక్షి):** జీవితంపై విరక్తి చెంది యువకుడు మృతి చెందిన ఘటన కడెం మండలంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే గ్రామస్తులు పోలీసులు తెలిపిన కథనం ప్రకారం... కడెం మండలంలోని నచ్చన్ ఎల్లాపూర్ గ్రామానికి చెందిన జాడి లింగన్న (32) అనే వ్యక్తి ఆరోగ్య సమస్యలు మరియు ఇంటి కోసం చేసిన అప్పులు తీర్చలేక మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది శనివారం రోజున నర్సాపూర్ గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కడెం ఎస్సై పి సాయి కిరణ్ తెలిపారు. మృత్యునికి ఇద్దరు కుమారులు కలరు.

## మామిండ్ల కుటుంబ మహా సమ్మేళనం





**మహనీయుల స్ఫూర్తితో ముందుకు సాగాలి**

పాలకుర్తి, ఏప్రిల్ 19(జనంసాక్షి) పాలకుర్తి పట్టణానికి చెందిన మామిండ్ల (వంశం) కుటుంబ మహ సమ్మేళనం అదివారం మండల కేంద్రంలోని మాంగల్య గార్డెన్లో నిర్వహించారు. ఆ కుటుంబంలో (వశంలో) వివిధ రంగాల్లో రాణిస్తున్న ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భం గా ప్రముఖ కవి, రచయిత, మామిండ్ల రవేష్ రాజా మాట్లాడుతూ ముదిరాజ్ కులానికి చెందిన మామిండ్ల వంశస్తులు సామాజిక సేవా. రాజకీయ, ఆర్థిక అనేక రంగాల్లో సత్తా చాటాలని సూచించారు. సమాజాభివృద్ధిలో నిస్వార్థంగా భాగస్వాములు కావాలని, మానవత్వాన్ని చాటి చె ప్పాలని అన్నారు. సామాజిక రుగ్మతలను తొలగించేందుకు విద్యా అవకాశాలను అం దిపుచ్చుకోవాలని కోరారు. ఉన్నత చదులు చదివి ఉద్యోగాల్లో రాణించాలని తెలంగాణ సాయుధ పోరాట యొధులు, స్వాతంత్ర సమర యోధుల. మహనీయుల స్ఫూర్తిలో ముందుకు తీసుకు పోవాలని అన్నారు. మహ సమ్మేళనంలో ఆ వంశానికి చెందిన 200 మంది వివిద కుటుంబాలకు చెందిన ప్రజా ప్రతినిధులు. మహిళలు పురుషులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మామిండ్ల (తప్ప) యాకయ్య. మామిండ్ల లక్ష్మణ్. మామిండ్ల (ఫోనెక్స్) మామిండ్ల సోమయ్య. మల్లయ్య. యాదగిరి. మామిండ్ల కవిత- శోభన్ బాబు. మామిండ్ల వెంకన్న. సోమన్న. తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఏటూరునాగారంలో గిరివాణి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**



**ములుగు ప్రతినిధి, ఏప్రిల్ 19(జనంసాక్షి) :** సోమవారం ఐటీడీఏ ఏటూరునాగారం లో ప్రజావాణి గిరివాణి (గిరిజన దర్బార్) కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా ఈ నెల 20వ తేదీన సోమవారం ఏటూరునాగారంలోని ఐటీడీఏ సమావేశ మందిరంలో ప్రజావాణి - గిరివాణి (గిరిజన దర్బార్) నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకొని తమ అర్జీలను సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీఓలు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరుకావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

## సీఎం పర్యటనలో భాగంగా ఇసుక రవాణా నిషేధం

**మొగుళ్లపల్లి ఎస్ఐ ముప్ప సురేష్**

**మొగుళ్ళపల్లి ఏప్రిల్ 19 ( జనం సాక్షి)** సీఎం రేవంత్ రెడ్డి పర్యటన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఉన్నందున ఇసుక రవాణాను నిషేధించడం జరిగిందని మొగుళ్ళపల్లి ఎస్ఐ ముప్పు సురేష్ తెలిపారు. ఆదివారం ఆయన తన చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి పర్యటనలో భాగంగా జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇసుక రవాణాను నిషేధించడం జరిగిందని, ట్రాక్టర్ యజమానులు నిబంధనలను పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## మేడిగడ్డ అవినీతి అక్రమాల వల్లే బిఆర్ఎస్ ఓటమి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు**



**కాటారం ఏప్రిల్ 19 (జనం సాక్షి):** మేడిగడ్డ ప్రాజెక్టులు జరిగిన అవినీతి అక్రమాల వల్లే 2023లో జరిగిన ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలైందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ కోట రాజబాబు, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ పథకాన్ని తిరుమల సమ్మయ్య పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఓడించిన ,ఆ పార్టీ నాయకుల వైఖరిలో మార్పు రావడంలేదని ,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు ,ఈజిసి కౌన్సిల్ మెంబర్ దండు రమేష్ జిల్లా అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్యలు అన్నారు. ఆదివారం కాటారం మండల కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ మేడి గడ్డను సందర్శించి బిఆర్ఎస్ నాయకులు చేసిన వాక్యాలను ఖండించారు. నస్తూర్ పల్లి సీఎం పర్యటనను రైతులు మహిళలు ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు అంగోత్ సుగుణ, డిసిసి జనరల్ సెక్రెటరీ కుంభం స్వప్న డిసిసి వైస్ ప్రెసిడెంట్ రాజిరెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ చీమల సందీప్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీటూరి మహేష్, మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయని శ్రీనివాస్, శ్రీనివాస్,రాజు మహేష్, కాలేశ్వర దేవస్థాన డైరెక్టర్ బీసుల నర్సయ్య, తదితరులు మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**ఇద్దరి పరిస్థితి విషమం**



**భీమదేవరపల్లి, ఏప్రిల్ 19 (జనం సాక్షి) :** మండలంలోని ముల్కనూరు గ్రామ శివారులో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం విషాదాన్ని మిగిల్చింది. కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థలో పనిచేస్తున్న ముగ్గురు వ్యక్తులు వరంగల్‌లో నివసిస్తున్న తమ అక్క ఇంటికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. భీమదేవరపల్లి క్రాస్ సమీపంలో వారి కారు ఓవర్‌టేక్ చేసే ప్రయత్నంలో అదుపుతప్పి ఢీకొనడంతో ప్రమాదం సంభవించింది. స్థానికుల వివరాల ప్రకారం ఎస్.పోతారం గ్రామానికి చెందిన భాస్కర్ (42), ప్రైవేట్ టీచర్ అక్కడికక్కడే మృతి చెందారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడి ప్రాణాపాయ స్థితిలో ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే ముల్కనూరు 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ విద్యాసాగర్, పైలెట్ సునీల్ సమన్వయంతో గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం వారిని వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు.